## గణేష్ మండపాల వద్ద ఘనంగా అన్నదానాలు



**దశ, ఎల్బీనగర్:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనానికి మరో రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. భక్తులు, కాలనీ వాసులు, యువత ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొంటూ అన్నదాన కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారు. గణేష్ నవరాత్రుల చివరి రోజులు కావడంతో మండపాల వద్ద భక్తుల రద్దీ పెరుగుతోంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## 'బేటీ పడావో' కంటే 'బేటీ బచావో' ముఖ్యం: ఆచార్య విమలసాగరసూరీశ్వర్జీ మహారాజ్



**దశ, హైదరాబాద్ :** మహిళా సాధికారతతో పాటు వారి రక్షణకు సమాజం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రస్తుతం 'బేటీ పడావో' కంటే 'బేటీ బచావో' ఎంతో ముఖ్యమని జైనాచార్యులు ఆచార్య విమలసాగరసూరీశ్వర్జీ మహారాజ్ అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సోమవారం మహావీర్ స్వామి జైన శ్వేతాంబర్ సంఘ్ ఆధ్వర్యంలో 'భారతీయ నారీ: గౌరవం, భద్రత' సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాశ్చాత్య ధోరణుల ప్రభావంతో యువత ధర్మం, కుటుంబ వ్యవస్థలకు దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. లవ్ జిహాద్, మత మార్పిడుల ముప్పు నుంచి మన సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వక్త కాజల్ హిందుస్తానీ మాట్లాడుతూ.. వీర నారీమణుల త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లవ్ ఫర్ కా ఫౌండేషన్ తరపున కాజల్ హిందుస్తానీకి 'ఆర్య నారీ గౌరవ్ సమ్మాన్' పురస్కారం అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో జస్మత్ పటేల్, రిద్ధిష్ జాగీర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ అడ్డాలో వినాయక నవరాత్రి అన్నప్రసాద వితరణ



**దశ ఓయూ:** సెంటెన్స్ స్కూల్ సమీపంలోని లేబర్ అడ్డా ఆటో స్టాండ్ వద్ద సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటో స్టాండ్ నాయకులు, బీజేపీ నాయకులు మల్లికంటి వీరన్న, రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, బండ చంద్రారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు వేణు యాదవ్, లాలాపేట డివిజన్ అధ్యక్షుడు ఉపేందర్ యాదవ్, నాయకులు బండ శివరెడ్డి, సంపత్, టెంపుల్ సాయి, మణికంఠ, కేదారి తదితరులు పాల్గొన్నారు. ఆటో మల్లయ్య, పెయింటర్ రాజు, రజక రవి, నరేష్, వెంకన్న, శ్రీనివాస్, ఆటో శీను, లక్ష్మణ్‌స్వామి, కనకరాజు తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.


## నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ

❖ విక్రమ్ ఆదిత్య దంపతులు ప్రత్యేక పూజలు




**దశ, ఓయూ:** ఓల్డ్ నాచారంలో నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం విక్రమ్ ఆదిత్య సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు విక్రమ్ ఆదిత్య దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓల్డ్ నాచారం లో నేతాజీ యూత్ క్లబ్ సభ్యులు అంగరంగ వైభవంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించడం చాలా గర్వంగా ఉందన్నారు. సుమారు వెయ్యి మందికి అన్నప్రసాద వితరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరారెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు..



**దశ ఓయూ:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాచారంలోని వీరారెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విక్రమ్ ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దంతూరి సదానంద్, శశిధర్, ప్రవీణ్, విజయ్, రాజమౌళి, శ్రీనివాస్, బి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వానర సేన గణపతి మండపంలో ఘనంగా మహాగణపతి హోమం



❖ లోకకల్యాణార్థం 51 నారికేళ అష్టద్రవ్య హవనం.

❖ పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు.

**దశ, హైదరాబాద్ :** లోకకల్యాణం, సమాజ శాంతిని ఆకాంక్షిస్తూ బేగంబజార్ ఫీల్‌ఖానాలోని వానర సేన గణపతి మండపం వద్ద 'విశ్వ విజయ్ మిత్ర మండల్' ఆధ్వర్యంలో సహస్ర మోదక, 51 నారికేళ అష్టద్రవ్య మహాగణపతి హోమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. మండప నిర్వాహకులు సూరజ్ వ్యాస్, హనుమాన్ వ్యాస్, కమల్ పాండేల నేతృత్వంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు, ప్రధాన పూజారి ప్రసాద్ భట్ శిష్యబృందం ఆధ్వర్యంలో గణపతి పూజ, కలశ స్థాపన, మహాభిషేకం, పుష్పాలంకరణ, 51 కొబ్బరికాయలు అష్టద్రవ్యాలతో ప్రత్యేక హవనం, మహామంగళహారతి వంటి విశేష పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్, పవన్ పూజారి, మహావీర్ శర్మ తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శివశంకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రధాన పూజారి ప్రసాద్ భట్, అతిథులు మాట్లాడుతూ.. మహాగణపతి హోమంలో పాల్గొనడం వల్ల సర్వ విఘ్నాలు తొలగిపోయి, ప్రజలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు.

వ్యాపార కేంద్రమైన బేగంబజార్‌లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఈ హోమాన్ని తిలకించేందుకు బేగంబజార్ పరిసర ప్రాంతాల నుంచి మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## చౌటుప్పల్‌లో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



**దశ, చౌటుప్పల్:** చౌటుప్పల్ పురపాలక సంఘ కార్యాలయంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పురపాలక చైర్‌పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, బహుజనులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలు, అందించిన సేవలు చిరస్మరణీయమని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు బద్రి గాలయ్య, పాక చిరంజీవి, పిల్లలమర్రి మధుసూదన్, కోఆప్షన్ సభ్యులు పస్తం గంగారామ్, నాయకులు దేప రాజు, ఉడుగు రమేష్, చిక్కా నరసింహ, బడుగు లక్ష్మయ్య, బడుగు మోహన్ బాబు, గోశిక శ్రీకాంత్, బడుగు బాలరాజు, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 84 ఫిర్యాదులు



*అర్జీలను పెండింగ్‌లో ఉంచొద్దు..*
*నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి: కలెక్టర్ నారాయణ రెడ్డి.*

**దశ, రంగారెడ్డి:** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు.

ఈ సందర్భంగా మొత్తం 84 ఫిర్యాదులు అందగా.. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 44, ఇతర శాఖలకు సంబంధించినవి 40 ఉన్నాయి. ఫిర్యాదుదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రజల నుంచి అందుతున్న ప్రతి వినతిని అధికారులు అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, ప్రజలకు సత్వర పరిష్కారం అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కిరణ్మయి, చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఓయూకు కేటాయించిన రూ.1,000 కోట్లు విడుదల చేయాలి



■ *విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం: రామచందర్‌రావు*

**దశ, ఓయూ:** ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన రూ.1,000 కోట్లను వెంటనే విడుదల చేసి, అభివృద్ధి పనులు చేపట్టాలని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఏబీవీపీ ఓయూ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భగీరథ హాస్టల్ (ఓల్డ్ పీజీ)లో నిర్వహించిన వినాయక పూజా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ప్రొఫెసర్లు, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, పీహెచ్‌డీ, పీడీఎఫ్ స్కాలర్లతో ఓయూలోని సమస్యలు, అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో తగినంత బోధన, బోధనేతర సిబ్బంది లేకపోవడం, మౌలిక వసతుల కొరత, పాలనాపరమైన సమస్యలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఓయూ అభివృద్ధికి రూ.1,000 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఆ నిధులు వాస్తవంగా విడుదలయ్యాయా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. నిధులను వెంటనే విశ్వవిద్యాలయానికి విడుదల చేసి అభివృద్ధి పనులు ప్రారంభించాలని అన్నారు. ఓయూ విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతటి పోరాటానికైనా ముందుంటానని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ ప్రముఖ్ రామకృష్ణ, ప్రొఫెసర్లు వీరబాబు, బాలు నాయక్, సభావతు రవి, పరంధాములు, విద్యానగర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నిఖిల్, ఓయూ ఏబీవీపీ నాయకులు శ్రీహరి, సురేష్, జీవన్, నరేందర్, హరిప్రసాద్, రాజు, పృథ్వీ, మోహన్‌బాబు, దృహన్, శేఖర్, మోక్షిత్, ఇక్షిత్, పాండురంగ, చరణ్, విజయ్‌సింగ్, అజయ్, వీరబాబు, సతీష్, అన్వేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు; కూచిపూడి నృత్య ప్రదర్శన



**దశ, ఓయూ:** గోకుల్‌నగర్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో విఘ్నేశ్వరుడు కొలువుదీరారు. శ్రీ వినాయక స్వామి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ప్రసాద్ ఏవీఎస్‌సీ, పావని శ్రీలత బృందం ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఓయూ ఏసీపీ జి. జగన్, సీఐ దాసు, ఎస్ఐ కావ్య, బీజేపీ నాయకుడు బండ శివరెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని నిర్వాహకులు సీను, లడ్డు, రాజు, సురేష్, మల్లేష్, నారాయణరెడ్డి, నవీన్ తదితరులు నిర్వహించారు.

## నాచారం ఎర్రకుంటలో సైబర్ నేరాలపై అవగాహన



**దశ, ఓయూ:** నాచారం ఎర్రకుంటలో సోమవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఐ వరుణ్ కాంత్‌రెడ్డి, ఎస్ఐ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మోసపూరిత కాల్స్, సందేశాలు, లింక్‌ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## మాణికేశ్వర్‌నగర్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి



**దశ, ఓయూ:** మాణికేశ్వర్‌నగర్‌లో అధిక విద్యుత్ లోడ్ కారణంగా తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, సమస్య పరిష్కారానికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని టిటిడిపి తార్నాక డివిజన్ అధ్యక్షుడు గండికోట విజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం తార్నాక టీఎస్ఎస్‌పీడీసీఎల్ సహాయ ఇంజనీర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ లోడ్‌కు సరిపోవడం లేదని, రోడ్డు పక్కన ఇంటికి ఆనుకుని ఉండటంతో విద్యుత్ అంతరాయాల సమయంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రాత్రి వేళల్లో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యను పరిశీలించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికి మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోదాసు రవి, శివరాత్రి గోపి, ఆలకుంట గణేష్, జి. రాము, బోదాసు విజయ్, గండికోట నాగరాజు, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# మారని పార్ట్ టైం టీచర్ల బతుకులు




- అవే జీతాలు, అవే బతుకులు
- పేరుకే టీచర్లం.. రోజుకు 600
- అడ్డ మీద కూలి జీతం 900
- మూడేళ్లుగా పెంచుతాం అన్నారు
- వేసవికాలంలో రాని వేతనం
- హీనంగా చూస్తున్న ప్రభుత్వం
- ప్రభుత్వాలు మారినా మారని పార్ట్ టైం బతుకులు
- ఈసారైనా జీతాలు పెరగాలి

**దశ ప్రతినిధి తాండూర్:**

అడ్డ మీద కూలీ జీతం రోజుకు 900 నుంచి 1200 రూపాయలు చెల్లిస్తారు. రెస్టారెంట్లో సర్వర్ కి రోజుకు 1500 రూపాయలు, హోటల్లో ప్లేట్లు తీసేవాడికి రోజుకు 800 రూపాయలు జీతం చెల్లి స్తారు. చివరికి అడుక్కుతినే వాడికి కూడా రోజుకు వెయ్యి రూపాయల పైమాటే వస్తుంది. ఇలా ఉంటే గురుకులంలో పనిచేసే టీచర్ల వేతనం మాత్రం రోజుకు 600 నుంచి 800 చెల్లిస్తున్నారు. ఇంకొందరికి 400 నుంచి 500 మాత్రమే చెల్లి స్తారు.

గ్యాస్ ధరలు పెరుగుతున్నాయి, పెట్రోల్.. డీజిల్ ధరలు పెరుగుతున్నాయి, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. కానీ గురుకులాలలో పని చేసే పార్ట్ టైం టీచర్ల జీతాలు మాత్రం పెరగడం లేదు. రోజురోజుకు పని మాత్రం పెరుగుతుంది.. జీతాలు మాత్రం పెరగట్లేదు. వీళ్లంతా రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచే స్తారు.

కానీ వాళ్లకు చెల్లించే జీతం లో సగం కూడా చెల్లిం చడం లేరు. టీచర్లు అంటే ఇంత నిర్లక్ష్యమా? గతిలేక ఈ ఉద్యోగం ఎంచుకున్నారు. ఈ వృత్తిపైన ఇష్టంతోనే పనిచేస్తున్నాం. ఏదో ఒక రోజు వేతనాలు కూడా పెరుగుతాయి అని చిన్న ఆశతో పని చేస్తున్నాము. మాకు కూడా సమాజంలో గౌరవం ఉంటుందని భావిస్తున్నాము అని పార్ట్ టైం ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి సంవత్సరం డెమోలా?

ఈ పార్ట్ టైం ఉద్యోగానికి కూడా ప్రతి సంవత్సరం డెమోలు నిర్వహిస్తారు. ఇందులో వేల జీతాలు ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా ఇతర ఉద్యోగాలు వస్తే ఇంకొక విషయం ఆలోచన చేయకుండా వెళ్ళిపోతున్నారు. అంటే ఇందులో పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. అలాంటిది తక్కువ వేతనంతో పార్ట్ టైం ఉపాధ్యాయులు వస్తున్న వాళ్లకు ప్రతి సంవత్సరం డెమోలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ప్రతి సంవత్సరం డెమోల నిర్ణయాన్ని తొలగించి ఆటో రెన్యు వల్ సిస్టం తీసుకురావాలి. 12 నెలల వేతనం చెల్లించాలి. హెచ్ఆర్, హయ్యర్ తదితర ఇంక్రిమెంట్లు ఇవ్వాలి. అప్పుడే వీళ్లకు కూడా సరైన గౌరవ మర్యాదలు దక్కుతాయి. అప్పుడు విద్యా వ్యవస్థ కూడా గాడిలో పడుతుంది.




## పొట్ట నిండదు, బట్ట చినగదు

పార్ట్ టైం ఉపాధ్యా యుల వేతనంతో వాళ్ల పొట్ట నిండదు. అదేవిధంగా వేసుకున్న బట్ట చినగదు. అంటే వాళ్లకు వేతనాలు తక్కువగా చెల్లిస్తారు. పేరుకు మాత్రమే మేము టీచర్లు అని చెప్పుకుంటారు.

తీరా చూస్తే వాళ్ళ పొట్ట నిండదు.. బట్ట చినగదు అనే సామెత లా ఉంటుంది. వేతనాలు కూడా ఎప్పుడు వస్తాయో తెలియదు. గత కొద్ది రోజుల క్రితం మహాత్మ జ్యోతి బాపూలే గురుకులల్లో పాఠం ఉపాధ్యాయుల వేత నాలు స్వల్పంగా ఎక్కువగా ఉన్నాయి. అలా ఉండడం వల్ల వెంటనే తగ్గించేశారు.

ఇది సరైన పద్ధతి కాదు. వేతనాలు తగ్గించే అధికారం ప్రభు త్వాలకు లేదు. పెంచే అధికారం మాత్రమే ఉంది. ఎలాంటి ఆప్షనల్ హాలిడేలు ఉండవు. మహిళలకు అయితే తీవ్ర ఇబ్బందులు ఉన్నా కానీ సెలవులు మంజూరు కావు. ప్రసూతి సెలవులు అసలుకే ఉండవు. మహిళా ఉపాధ్యాయులు ప్రసూతి సమ యంలో చేస్తే ఉద్యోగం చేయాలి లేకుంటే వదులు కోవాలి. రెండవ ఆప్షన్ ఉండదు. ఇప్పటికైనా సరైన సౌకర్యాలు కల్పించాలి.



"- మహేష్,
వికారాబాద్ జిల్లా గురుకులాల అధ్యక్షుడు



# గుప్త నిధుల తవ్వకాల కేసులో 12 మంది అరెస్ట్

- ❖ పరారీలో ఉన్న ముగ్గురిలో ఇద్దరిని
- ❖ అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ❖ మరో వ్యక్తి కోసం కొనసాగుతున్న గాలింపు

**దశ, హైదరాబాద్:** నిజాం కాలం నాటి పురాతన మసీదు వద్ద గుప్త నిధుల కోసం రాత్రివేళ తవ్వకాలు జరిపిన కేసులో పోలీసులు 12 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారైన ముగ్గురిలో ఇద్దరిని కూడా పోలీసులు తాజాగా అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి కోసం గాలింపు కొనసాగుతోంది.

ఈ ఘటన పెన్‌పహాడ్ మండలం అనాజీపురం రెవెన్యూ పరిధిలోని రాజాపేటలో చోటుచేసుకుంది. సూర్యాపేట సర్కిల్ కార్యాలయంలో పెన్‌పహాడ్ ఎస్ఐ బాలునాయక్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ రాజశేఖర్ కేసు వివరాలను వెల్లడించారు. సెప్టెంబర్ 16న రాత్రి రాజాపేటలోని పురాతన మసీదు భవనం, పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టడాన్ని గ్రామస్థులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు 13 మందిలో 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పరారైన ముగ్గురిలో మరో ఇద్దరిని పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. కాసారబాదకు చెందిన కొమరాజు నరసింహ మాత్రం ఇంకా పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు. అరెస్టయిన వారిని దొంగరి మధన్, షేక్ సైదా, సయ్యద్ అమీర్ అలీ, షేక్ రహమాన్ రఫీ, షేక్ అహమ్మద్, షేక్ మహ్మద్ రఫీ, మైనుద్దీన్, మహ్మద్ సుల్తానా మియా, మహ్మద్ యాసిన్, మీనయ్య, సయ్యద్ అక్బర్, రూపాని వెంకన్నగా పోలీసులు గుర్తించారు. అరెస్టు చేసిన 12 మందిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న కొమరాజు నరసింహ కోసం గాలింపు కొనసాగుతోందని సీఐ రాజశేఖర్ వెల్లడించారు.

# మణికేశ్వరి నగర్ లో వైభవంగా లంబోధర నవరాత్రి వేడుకలు

❖ గండికోట విజయ్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు..



**దశ ఓయూ:** మణికేశ్వరి నగర్ 7టెంపుల్ లో గణేష్ నవరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తార్నాక డివిజన్ టీ టీడీపీ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ దంపతులు దంపతులు విఘ్నేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాలనీవాసులు, మహిళలు భక్తిశ్రద్ధలతో భక్తిగీతాలు ఆలపిస్తూ స్వామివారిని ప్రార్థించారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్యాంకు రుణాలు, వారసత్వ బదలాయింపులో ఇబ్బందులు

**దశ, హైదరాబాద్:** పేద రైతులు సాగు చేసుకుంటున్న భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం కారేపల్లి మండలంలో 22ఏ జాబితాలో ఉన్న భూముల వివరాలను రైతులతో కలిసి సంఘం నాయకులు సేకరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లి, మాణిక్యారం, కోమట్లగూడెం తదితర రెవెన్యూ పరిధుల్లో సుమారు 3 వేల ఎకరాల సాగుభూమి 22ఏ జాబితాలో ఉన్నట్లు తెలిపారు. ఈ కారణంగా రైతులు బ్యాంకు రుణాలు పొందడం, పాత రుణాలను రెన్యూవల్ చేసుకోవడం, భూముల వారసత్వ హక్కులను బదలాయించుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ధరణి విధానంలో పార్ట్2లో ఉన్న భూములను ప్రస్తుతం భూభారతి పరిధిలో 22ఏ జాబితాలో చేర్చడం వల్ల రైతుల హక్కులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రాంబాబు అన్నారు.

# నాచారం లో గణేష్ సురక్ష సంకల్ప్–2026

## సైబర్ నేరాలపై అవగాహన



**దశ, ఓయూ:** 'గణేష్ సురక్ష సంకల్ప్-2026' కార్యక్రమంలో భాగంగా నాచారం భవానీనగర్‌లో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. కార్యక్రమంలో సీఐ ధనుంజయ్, డీఐ వరుణ్ కాంత్ రెడ్డి, ఎస్ఐలు విజయ, భాస్కర్, గోవర్ధన్ పాల్గొని ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింక్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీ తదితర సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు.

# కా రాజా గణేష్ మండపాన్ని సందర్శించిన శశిధర్



**దశ, ఓయూ:** హెచ్ఎంటీ నగర్‌లో ఏర్పాటు చేసిన కా రాజా గణేష్ మండపాన్ని భాగ్యనగర్ ఉత్సవ సమితి అధ్యక్షుడు శశిధర్ సోమవారం సందర్శించారు. విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంటీ నగర్ అసోసియేషన్స్ ఆర్గనైజర్ అజిత్‌రెడ్డి శశిధర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మండపంలో మహాభారత ఘట్టాలు ఉట్టిపడేలా వివిధ రూపాల్లో ఏర్పాటు చేసిన అలంకరణలను శశిధర్ అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకురాలు అనిత పద్మారెడ్డి, హెచ్ఎంటీ నగర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెచ్ఎంటీ నగర్‌లో కా రాజా గణేష్ మండపం సందర్శించిన ఎమ్మెల్సీ వెంకట్



**దశ, ఓయూ:** నాచారం హెచ్ఎంటీ నగర్‌లో ఏర్పాటు చేసిన కా రాజా గణేష్ మండపాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సోమవారం సందర్శించారు. విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంటీ నగర్ అసోసియేషన్స్ ఆర్గనైజర్ అజిత్‌రెడ్డి ఎమ్మెల్సీ వెంకట్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. మండపంలో మహాభారత ఘట్టాలు ఉట్టిపడేలా వివిధ రూపాల్లో చేసిన అలంకరణలను ఎమ్మెల్సీ వెంకట్ అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎంటీ నగర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణనాథుని పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు



**దశ, ఓయూ:** వినాయక చవితి వేడుకల్లో భాగంగా తార్నాక చింతల్లో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి గణపతి పూజా కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దీనికి బిఆర్ఎస్ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్, తుంగ లక్ష్మణ్ తదితరులు హాజరైనారు. గణనాధుని ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, మనోహర్, యాదగిరి, కరుణాకర్, నరేష్, దేవా, సాయి, ప్రశాంత్, శాంతి, యగ్నేష్, చైతు, బాలమణి, కళ తదితరులున్నారు.

# చెంగిచెర్లలో వైభవంగా లంబోధర నవరాత్రి వేడుకలు.. సంతోషి–శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజలు



**దశ, ఓయూ:** శ్రీ మణికంఠ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో లంబోధర నవరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వి. సంతోషి-శ్రీనివాస్ దంపతులు విఘ్నేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాలనీవాసులు, మహిళలు భక్తిశ్రద్ధలతో భక్తిగీతాలు ఆలపిస్తూ స్వామివారిని ప్రార్థించారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.